

హిమబిందు

# మలాలా

## ది గ్రేట్

మలాలా -

సార్థకమయిన పేరు -

ప్రపంచ చరిత్ర లోనే తొలిసారిగా బ్రిటిష్ సైన్యం ఒక చిన్న దళం చేతిలో ఓడిపోయినది.అవి 1880 సంవత్సర ప్రాంత రోజులు,ఆఫ్గాన్ సైన్యం బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో పోరాడుతున్న వేళ,యుద్ధభూమిలో ఆఫ్గాన్ జెండా నేలపై పడపోతోంది,ఒక వీర వనిత ఆ జెండా నేలకూలకుండా పట్టుకొని ఆంగ్ల తుపాకులకు ఎదురుగా నిలిచినది, ఆమె...పేరు మలాలా...(మేయివాండ్ మలాలా). కండహార్ కు పడమటి వైపు ఉన్న ధూళి దూసర లిప్తమయిన మైవాండు గ్రామానికి చెందినవారు మలాలే. ఆమె తండ్రి,ఆమె కు కాబోయే భర్త యుద్ధంలో సైనికులు,ఆమె కొందరు యువతులతో కలిసి యుద్ధ భూమికి పోయి తన వారికి సేవలు చేస్తోంది ఓ నర్సులా.

ఆఫ్గాన్లు వందల సంఖ్యలో నేలకొరిగారు,ఓటమి ఇక తప్పదేమో అనే భయం ఆ సేనని ఆవరించినది. జెండాని పట్టుకొన్న సైనికుడు తుపాకి దెబ్బకి నేలకు ఒరిగాడు,ఆఫ్గాన్లు జెండా నేల పై పడపోతున్న సమయాన మలాలే చూసినది, పరుగు పరుగున వెళ్లి ఆ జెండా కర్రను అందుకుంది. వెంటనే"నా ప్రియమయిన యువ వీరులారా,భయపడి పారిపోవద్దు,వెనుతిరిగే వారు సిగ్గుపడాలి.అది మృతి కన్నా ధారుణమయినది. మన పౌరుషం ముందు ఈ తెల్ల ముఖాలెంత? పోరాడండి,పోరాడండి,"అనే అర్థం వచ్చే మాటలతో తన వారిని పురికొల్పినది. ఒక ఆడపిల్ల నోటినుండి ఆ మాటలు రావటం తో  సిగ్గుపడిపోయిన ఆఫ్గాన్ల వీరులు రెచ్చిపోయి శత్రువులపై వీర విహారం చేసారు,చివరికి విజయలక్ష్మి వారినే వరించినది.

బ్రిటిష్ చరిత్ర లోనే తొలి సారి వారి సైన్యం ఓ చిన్న దళం చేతిలో అపజయాన్ని రుచి చూసినది.అదీ ఓ ఆడకూతురు ప్రోత్సాహ బలం తో ముందు నడిచిన సైనిక దళం చేతిలో. (మనకు మోహిని భస్మాసురుడు కథ గుర్తుకు వస్తుంది,ఆడదాని శక్తిని తక్కువ అంచనా వేసిన భస్మాసురుడు, శంకరుని తానూ ఎవరిచేత మరణం పొందకుండా కేవలం ఆడదాని చేతిలో అయితే ఫర్వాలేదు అన్నట్లుగా వరం కోరతాడు,ఎందుకంటే మహావీరులే అతన్ని ఏమిచేయలేరు,ఇక ఒక ఆడది ఏమి చేయగలుగుతుందనే నిర్లక్ష్య వైఖరి. కాని  చివరికి ఆతని క్రూర కృత్యముల ధోరణికి దేవతలందరూ అమ్మవారిని వేడుకొనగా ఆవిడ మోహినీ రూపం లో భాస్మాసురిని వధించినది.)

మలాలే తుపాకి దెబ్బ తగిలి మరణించినా ఆమె పేరు సజీవంగా వందలేళ్ళు శాశ్వతంగా నిలిచిపోయినది.ఆమె స్మారక చిహ్నాలు ఇంకా ఆఫ్గాన్ల నేల నాలుగు వైపులా పరచుకొని ఉన్నాయి.

12 జులై 1997 న మింగోరా ప్రాంతం పాకిస్తాన్ లోనిది, పాకిస్తానీ వనితల గుండెలలో చిరు దీపాన్ని వెలిగించడానికి సూర్యుడు ఉదయిస్తుండగా పష్తూన్ జాతికి చెందిన ఇంటిలో  ఒక పాప పుట్టినది.
ఆమెను చూడగానే వాళ్ళ నాన్న ఆనందంతో "మలాలే" అని అరిచాడు. "యత్ భావం థత్ భవతి"    ఏ ముహూర్తం లో వాళ్ళనాన్న అలా అరిచారో,ఆ పేరు విశేషమే ఏమో నిరూపించుకోగలిగిన కుమార్తనే ఆయన కు పుట్టినదని బహుశా అనుకోని ఉండరు.
ఆ చిన్నారే -మాలాలా యుసూఫజాయి. రచయిత.

పర్వతాల నడుమ స్వర్గం:-

స్వాత్ లోయ,మలాలా మాటల్లో చెప్పాలంటే "ఈ లోయ ప్రపంచం లోనే అందమయిన ప్రదేశం,ఇది ఒక పర్వతాల మధ్య ఉన్న స్వర్గం,సూర్య కాంతిలో తళ తళాడుతున్న సరస్సులు,మనసుకు హాయి నిచ్చే ధ్వనులతో జారి పడుతున్న జలపాతాలు లెక్కకు మించి.ఈ లోయ ప్రవేశ మార్గం లోనే "స్వర్గానికి స్వాగతం"(welcome to paradise),అనే బోర్డు కనిపిస్తుంది.ఆ మాట అక్షర సత్యం పూర్వపు రోజుల్లో.ఈ ప్రదేశానికి ఉద్యాన్ అనే పేరుండేది,దీనిని "స్విట్జర్లాండ్ ఆఫ్ ద ఈస్ట్",అని పాశ్చాత్యయాత్రికులు కొనియాడారు. పాకిస్తాన్ లో మొదటి స్కీ రిసార్ట్ ఇక్కడే కట్టబడింది.ఇంగ్లండుమహారాణి కూడా ఇక్కడే శ్వేతప్రసాదంలో కొన్నాళ్ళు బస చేసారు.అమిత ధనవంతులు ఇప్పటికీ ఇక్కడ వచ్చి కొన్నాళ్ళు ఉండి వెడుతుంటారు.

స్వాత్ లోయ ఇపుడు పాకిస్థాన్ లో అంతర్భాగంగా ఉంది. కాని ఒక్కపుడది స్వతంత్రరాజ్యం. 'వలీ'లనబడే రాజులు దీనిని పరిపాలించేవారు.వారు ఆంగ్లేయులకు సామంతులుగా వర్ధిల్లెవారు.ఆంగ్లేయులు భారతదేశాన్ని వదిలి పోయేటప్పుడు ఈ ప్రాంతం పాకిస్థాన్ లో కలిసి పోయింది.ఇది ప్రస్తుత పాకిస్థాన్రాజధాని అయిన ఇస్లామాబాద్ కి వంద మైళ్ళ దూరంలోనే ఉన్నా ఇక్కడి ప్రజలకి అది మరో దేశమనే భావనే ఇంకా నిలిచి పోయింది.

స్వాత్ లోయలో చాల పట్టణాలు ఉన్నాయి.అన్నింటిలోకి పెద్దది మింగోరా,నిజానికిది ఒక నగరమే.ఇది మలాలా'స్వంత ఊరు'క్రీస్తుకు పూర్వం నుండీ మహమ్మద్ గజనీ దండయాత్ర వరకు అంటే పదకొండవ శతాబ్ది దాకాఅదంతా బౌద్ధుల రాజ్యం.బౌద్ధశిల్ప కళ అద్భుతంగా అలరారిన ప్రాంతాల్లోఇది ఒకటి, కానీ ఇపుడక్కడ ఏమి లేవు. గజనీ దండయాత్రలతో వచ్చిన ఇస్లాం తప్ప.

**మలాలా జననం -**

ఇక్కడ జనాభాలో అధిక సంఖ్య పష్తూన్ తెగ వారు.మీకు యుద్ద వీరులు,స్వేచ్ఛాప్రియులు,ఈ తెగవారిలో ఇంకా పాత కాలపు నీతి,నిజాయితీలు,అతిథి మర్యాద కోసరం అవసరమయితే తాము పస్తులు ఉండటము,పరువు ప్రతిష్టలు పోయిన నాడు బ్రతకడం దండగ అనే గట్టి నిశ్చయాలు వీరి మానసిక వ్యావహారిక సంపదలు.ఇప్పటికి కూడా వీరిలో తమకు మగపిల్లలు పుడితే తుపాకులు పేల్చి ఆహ్వానించి గొప్ప ఉత్సవము చేసుకోవడం,ఆడపిల్ల పుడితే ఏ పండుగా లేకుండా తెర వెనుకనే ఉంచడం వారి ఆనవాయితీ.ఇటువంటి వాతావరణతీరులున్న పష్తూన్ తెగవారిలో జియాఉద్దీన్,తోర్పేకాయి దంపతులకు జూలై12,1997లో మలాలా జన్మించినది.

మలాలా పుట్టగానే,ఆమె తండ్రి ఆమెను తెరల వెనుక దాచలేదు.పైగా పండుగ చేశాడు.ఆమె ఉయ్యాలలో తన స్నేహితులచే డ్రై ఫ్రూట్స్ వేయించాడు.ఇలా కొడుకు పుట్టగానే మాత్రమే చేస్తారు. ఆమెను చూడగానే పష్తూన్

లకు చిరస్మరణీయురాలైన వీరవనిత మలాలే ను తలచుకొన్న యూసుఫ్ జాయ్ ఆమెకు ఆ పేరే పెట్టాడు."మలాలా" అని.ఆ రోజే పష్తూన్ జాతికి మరో నాయకురాలు పుట్టినదని ఆయన త్రికరణ శుద్ధిగా నమ్మాడు. ఆ నమ్మకాన్ని నిజం చేసి నిరూపించడానికి తన వంతు సహకారాన్ని అవసరమయితే ప్రాణాలకు తెగిస్సైనా సరే అందించాలనుకొన్నాడు,అలాగే చేశాడు కూడాను.

మలాలా పుట్టింటి వారిది చాలాబీద కుటుంభం.మలాలా తండ్రి అపుడే తన స్నేహితునితో కలిసి ఒక స్కూల్ పెట్టాడు.వారు ఒక గుడిసె లాంటి ఇంట్లో ఉండేవారు,దానికి రెండే గదులు,ఒకటి మాస్టర్ పడక గది కాగా రెండవది అతిథుల గది.వంట గది,బాత్ రూమ్ లాంటి సదుపాయాలులేవు,వంట ఆ ఇంటి ముందే కర్ర నేలపై చేసుకొనే వారు.గిన్నెలు కడగటం,బట్టలు ఉతుక్కోవడం,స్కూలు కొళాయి వద్ద కానిచ్చేవారు.పష్తూన్తెగ వారికి ఎపుడూ అతిథులను ఆదరించడం ప్రత్యేక లక్షణం.కాబట్టి చుట్టూ ప్రక్కల ఊర్లనుండి ఎవేరో ఒకరు పని మీద వస్తూనే ఉండేవారు,వారి అతిథి గది ఎపుడూ నిండుగానే ఉండేది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Malala+The+Great**

* * *